## తైలమర్దనము (ముక్కటము)

చంటి బిడ్డలకు మూడవ నెల రాగానే ప్రతి నిత్యమూ ఆముదములో సమానముగా ఆవునేతిని, నువ్వుల నూనెను కలిపిన నూనె మిశ్రమమును వంటికి మర్దన చేయుదురు. ఆ విధముగా చేయుట వలన బిడ్డలా శరీరమునందు రక్త ప్రసరణ బాగా జరిగి శరీరము, చర్మము మృదువుగాను , బలిష్టముగాను తయారగును. ఎలాంటి చర్మ వ్యాధులు దరిచేరవు. ఇది శిశువుకు ఒక సంవత్సరము వచ్చు వరకు చేయుట మంచిది. తదుపరి కూడా చేసిన మంచిదే. కాని నేటి కాలపు వైద్యులు ఆముదమును పిల్లలకు పట్టుట మంచిది కాదందురు. కాని మన ఆయుర్వేద వైద్యులు నిత్యమూ రెండు పూటల వాడుకగా ఆముదమును ప్రత్యేకముగా ఒక్క పాల చుక్కను కలిపి వెచ్చ జేసి రంగరించి పోయుట మంచిదని చెప్పెదరు. ఇది పూర్వమునుండి నేటివరకు ఈ ఆచారము వచ్చు చున్నది.